www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 18 అక్టోబర్ 2023

స్వామిత్వ సర్వే వేగవంతం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్వామిత్వ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ పు మందిరంలో జిల్లా కలెక్టర్ స్వామిత్వ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల స్టేజీ అప్డేషన్, జల్‌జీవన్ మిషన్‌ల పనుల పురోగతిపై సంబంధింత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు, సంబంధింత ఇంజినీరింగ్ శాఖల డీఈలు, ఈఈలుతో మండలాల వారీగా సమీక్షాసమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వామిత్వకు సంబంధించి జిల్లాకు 101 గ్రామాలకు మ్యాపులు అందగా 2 గ్రామాలు అండర్ డి పాపులేషన్‌లో ఉందని, 99 గ్రామాలలో స్వామిత్వ సర్వే, ఈ- సర్వే ప్రక్రియను జరుగుచున్నదని 65 గ్రామాలలో గ్రౌండ్ ట్రూథింగ్ జరుగుతుండగా, 34 గ్రామాలలో పూర్తి కావడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రౌండ్ వ్యాలీడేషన్ 29 గ్రామాలలో పూర్తి కాగా, 5 గ్రామాల్లో జరుగుతుందని, 13 నోటిఫికేషన్ 25 గ్రామాలలో పూర్తి, 20 గ్రామాలలో డ్రాఫ్ట్ 5 గ్రామాలలో ఆర్ఓఆర్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. 13 నోటిఫికేషన్ ఇచ్చిన జీడినెల్లూరు, గుడిపాల, బైరెడ్డిపల్లి, గుడిపల్లి, రామకుప్పం, శాంతిపురం, వి.కోట మొత్తం 7 మండలాలలో ఈ-కేవైసీ ప్రక్రియను మండల డిప్యూటీ తహశీల్దార్లు తమ లాగిన్‌లో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పురోగతికి సంబంధించి ప్రతి భవనం వారీగా స్టేజ్ అప్డేషన్ వివరాలను అతి జాగ్రత్తగా అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో ఫినిషింగ్, కంప్లీషన్, హ్యాండ్ ఓవర్‌లకు సంబంధించి ఎంపీడీవోలు కేటగిరీల వారీగా తెలిపిన వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకొని స్టేజ్ అప్డేషన్ వివరాలను పూర్తి చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి కనెక్షన్‌కు సంబంధించి 2024, జనవరి 26కు నిర్దేశించుకున్న లక్ష్యాలలో పెండింగ్‌లో ఉన్న 6,309 పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈలను ఆదేశించారు. ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలలో జరుగుతున్న 16వేల క్లోజర్ పనులను పూర్తిచేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 79లక్షల పని దినాలు కల్పించడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 63.91 లక్షల పని దినాలను కల్పించి 81 శాతంగా ఉందన్నారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడానికి ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ, డ్వామా పిడి గంగా భవాని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయ్ కుమార్, ఏడి సర్వే గౌస్ బాష, నెహ్రూ యువజన కేంద్రం కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, డిపిఆర్‌సి కోఆర్డీ నేటర్ షణ్ముగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

నగరిలో తొలిసారిగా రాష్ట్రస్థాయి జూనియర్ బాల్‌బాడ్మింటన్ పోటీల నిర్వహణకు శ్రీకారం..

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారుల అభివద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. నగరిలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్రస్థాయిలో తొలిసారిగా నిర్వహించనున్న 8వ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల ఆహ్వాన పత్రిలను మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడంతోపాటు వారిని వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇందులో భాగంగా నాలుగేళ్లుగా ఏపీసీఎం కప్, జగనన్న క్రీడాసంబరాలు, సాప్ క్రీడాపోటీలు, రోజా ఛారిటబుల్ ట్రస్ట్ క్రీడాపోటీలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీలు అంటూ ఎన్నో పోటీలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. నగరిలోని కేవీకే మైదానంలో రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలను తొలిసారిగా ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవుతారని తెలిపారు. రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు ఇక్కడ నిర్వహించే పోటీల్లో ఎంపికయ్యే క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.బాలాజీ, ఉపాధ్యక్షులు డి.గోపి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.సురేష్ బాబు, నగరి బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్, పీడీలు ఎన్ఆర్ మణి, చంద్ర, శ్రీనివాసతేజ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న మంత్రి రోజా

పంటలపై గజ దాడులు

- రైతులను అప్రమత్తం చేయని అటవీ శాఖ సిబ్బంది
- ఏనుగుల బెడద నుంచి రక్షించాలంటున్న ప్రజలు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం బోనమంద గ్రామం ఎర్రకుంట సమీపంలోని గార్గేయ నది ఒడ్డున ఉన్న పలువురి రైతుల పంట పొలాలపై ఏనుగుల మంద దాడి చేసి వరి, మామిడి, అరటి పంటలకు నష్టం కలిగించినట్టు రైతులు తెలిపారు. సోమవారం రాత్రి 12 ఏనుగుల గుంపు శ్రీనివాసులు, భాస్కర్, నారాయణ, నరసింహులుకు చెందిన వరి, అరటి, మామిడి పంట పొలాలపై దాడి చేసి అరటి, మామిడి కొమ్మలను విరిచి వేశాయి. వరి పొలాలలో విచ్చలవిడిగా తిరుగాడి పంటలకు నష్టం కలిగించినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో ఏనుగుల మంద వరిపై దాడి చేశాయని, పంట సాగుకు అప్పులు చేసి ఖర్చు పెట్టామని ఇప్పుడు ఆర్థికంగా నష్టపోయామని రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. అటవీ శాఖ వారు ఏనుగుల కదలికలను గుర్తించి రైతులకు సకాలంలో సమాచారం అందిస్తే తాము కూడా అధికారులకు సహాయ సహకారాలు అందించి ఏనుగుల మందను ఇటువైపు రాకుండా చూసేవారమని తెలిపారు. అటవీశాఖ వారు ఏనుగుల కదలికలపై దష్టి పెట్టకపోవడంతో తమకు తీవ్రంగా నష్టం కలిగిందని వారు వాపోతున్నారు. మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు జరిగిన పంట నష్టాన్ని గుర్తించి తమకు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు.

వరి పంటను తొక్కి నాశనం చేసిన ఏనుగులు

నష్టపోయామని వరిని చూపుతున్న రైతులు

18న మేరా మట్టి. మేరా దేశ్ ర్యాలీ : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈ నెల 18 న నియోజకవర్గ స్థాయిలో మేరా మట్టి మేరా దేశ్ కు సంబంధించిన ర్యాలీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ సంబంధింత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా జడ్పీ సీఈఓ, డిపిఓ, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ఈఓపిఆర్ అండ్ ఆర్‌డిలతో మేరా మట్టి మేరా దేశ్, జగనన్న పాల వెల్లువ, స్వామిత్వ సర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 18న నియోజకవర్గ స్థాయిలో మేరా మట్టి మేరాదేశ్‌కు సంబంధించిన ర్యాలీ నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయిలోని అధికారులు అందరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. జిల్లాలో రెండో విడతలో 11 మండలాలలో ప్రారంభించనున్న జగనన్న పాలవెల్లువ కార్యక్రమంకు సంబంధించిన సర్వే ఈ నెల 18 సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఎంపిడిఓ, తహశీల్దార్‌లను జేసి పి.శ్రీనివాసులు ఆదేశించారు. స్వామిత్వకు సంబంధించి ఈ-కేవైసి డిటిలు, విఆర్‌ఓల సమన్వయంతో పూర్తిచేయాలని డిపిఓ, ఈఓపిఆర్ అండ్ ఆర్‌డిలను ఆదేశించారు. డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ, నెహ్రు యువజన కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే మెరుగైన వైద్యసేవలు: ఎమ్మెల్యే

జగనన్న సురక్ష వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ద్వారా మెరుగైన వైద్యసేవలు ప్రజల చెంతకే అందుతోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 9వ వార్డు సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్‌లు మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్యే వైద్యశిబిరంలో అన్ని కౌంటర్లను పరిశీలించి అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పలు కౌంటర్ల వద్ద రోగులతో మాట్లాడారు, వారి ఆరోగ్య పరిస్థితిని, అందిన సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యశిబిరానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. మేయర్, డిప్యూటీ మేయర్లు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. ఐసిడిఎస్, మెప్మా స్టాల్స్‌ను సందర్శించారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్, సీఎంఎం గోపి, ఎసీపీ రామకష్ణుడు, వైద్యాధికారులు, నగరపాలక అధికారులు, వార్డు కార్యదర్శులు, వాలంటీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్వీ గోశాలలో రూ.46 కోట్లతో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్

ప్రజాశక్తి- తిరుమల : దేశవాళీ గో జాతుల అభివద్ధికి, జన్యుపరమైన సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో తిరుపతిలోని ఎస్వీ గోసంరక్షణ శాలలో జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు, టీటీడీ సంయుక్తంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తోందని ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలో తన కార్యాలయంలో ఈవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మత్స్య, పశుసంవర్ధక శాఖలు గోవుల జన్యు పరిరక్షణ కోసం రూ.46 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. ప్రతి రోజూ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి అన్ని సేవలకు 60-100 కిలోల నెయ్యి, మూడు వేల లీటర్లు పాలు దేశవాళీ గో జాతుల నుండి ఉత్పత్తి చేయడానికి దేశావళి గోవులను అభివద్ధి చేయడమే లక్ష్యంగా టీటీడీ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌డీబీ, ఎన్‌డీఎస్‌లు సమన్వయం చేసుకుని ప్రాజెక్టులోని అన్ని భాగాలు విడుదల అయిన నిధుల ద్వారా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో శ్రీజా మహిళా మిల్క్ ప్రొడ్యుసర్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి, ఎన్‌డిడిబి ఎండి డాక్టర్ దేవానంద్, జేఈవో సదా భార్గవి, ఎఫ్‌ఎ అండ్ సిఎవో బాలాజి, సిఇ నాగేశ్వర్ రావు, గో శాల డైరెక్టర్ హరనాథ రెడ్డి, ఎస్వీ పశు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు డాక్టర్ సర్జన్‌రావు, డాక్టర్ వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాల వెల్లువ రెండో విడత సర్వే : జెసి

జగనన్న పాలవెల్లుల కార్యక్రమం పై మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరు: జగనన్న పాలవెల్లువ రెండవ విడతకు సంబంధించి పాడి రైతులను ఇంటింటా సర్వేని పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పశుసంవర్ధక శాఖ సమావేశం హాల్‌లో డిసిఓ.బ్రహ్మానంద రెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి ప్రభాకర్, డెయిరీ డెవలప్మెంట్ అధికారి రవిచంద్రన్ డిసిసిబి సీఈఓ మనోహర్ గౌడ్‌లతో కలిసి జిల్లాలో రెండో విడతలో జగనన్న పాల వెల్లువ సేకరణకు సంబంధించి సమావేశమయ్యారు. ఈసందర్భంగా 11 మండలాలలో పరిధిలో జగనన్న పాలవెల్లువ ద్వారా పాలు సేకరణకు పాడి రైతుల ఇంటింటికి వెళ్లి సర్వేపై రూట్ ఇన్ చార్జెస్‌లు, మెంటార్స్, అసిస్టెంట్ మెంటార్స్, అమూల్ డెయిరీ, డ్వామా ఏపిఎంలకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ కల్లా జగనన్న పాల వెల్లువకు సంబంధించి జిల్లాలో రెండో విడతలో 11 మండలాల్లో 107 రైతు భరోసా కేంద్ర పరిధిలోని గ్రామాలలోని పాడి రైతుల ఇంటింటికి వెళ్లి సర్వేని పూర్తిచేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తి అయ్యిన తర్వాత గ్రామాలలో పాడి రైతులతో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 1 నుండి పాలసేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమ మొదటివిడతలో పైలట్ ప్రాజెక్టు కింద వి.కోట, శాంతిపురం, రామకుప్పం మండలాలలోని 101 గ్రామాలలో ఇప్పటికే పాలసేకరణ జరుగుతుందని తెలిపారు. సర్వేకి సంబంధించి సమస్యలుంటే మొదటి విడతలో పనిచేసిన మెంటర్స్, రూట్ ఆఫీసర్స్‌ను అడిగి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో అమూల్ డెయిరీ మేనేజర్ నవీన్, ఏపిఎంలు, రూట్ ఇన్‌ఛార్జులు, మెంటార్స్, అసిస్టెంట్ మెంటార్స్, అమూల్ డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు



డిప్యూటీ సిఎంపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి నారా భువనేశ్వరి, నారా లోకేష్, చంద్రబాబు నాయుడులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు సంయుక్తంగా మంగళవారం ఎస్ఆర్‌పురం పోలీసు స్టేషన్‌లో సిఐ సత్తిబాబుకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొన్నా యుగంధర్ మాట్లాడుతూ నారా, నందమూరి కుటుంబ సభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్యత కాదని హితవు పలికారు. తమ నాయకుడు ఎన్‌టిఆర్ బొమ్మని పెట్టుకుని ఎన్నికల ప్రచారం చేస్తున్నారు అంటున్నారు.. మరి మీరు వైఎస్సార్ బొమ్మ లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమా.. అని సవాల్ విసిరారు. ఫిర్యాదు చేసిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, బాలాజీ నాయుడు, సిద్ధయ్య శెట్టి, వేమన నాయుడు, ఆరు మండలాల టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.

సింహ వాహనంపై మలయప్ప

కోలాటాల సందడి

ప్రజాశక్తి -తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం ఉదయం శ్రీమలయప్పస్వామివారు యోగనరసింహస్వామి అలంకారంలో సింహ వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వాహనం ముందు గజరాజులు ఠీవిగా నడుస్తుండగా, భక్తజన బందాలు భజనలు, కోలాటాలు, జియ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. రాత్రి ముత్యపు పందిరి వాహనంపై దర్శనమిచ్చారు. ఈ వాహన సేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈఓ ఎవి.ధర్మారెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్ తదితరులు పాల్గొన్నారు. సింహ వాహన సేవలో మొత్తం 11 కళాబందాలు, 284 మంది కళాకారులు పాల్గొని తమ సంగీత, నత్య, కళా ప్రదర్శనలతో భక్తులకు మరింత ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించారు. తమిళనాడు రాష్ట్రం కల్చరల్ ఇన్‌చార్జ్ పూర్ణ పుష్కల మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహంతో మాడ వీధుల్లో ప్రదర్శనలివ్వడం తమ అదృష్టమని సంతోషం వ్యక్తం చేశారు. చెన్నై, సెలం, తిరుచ్చి, శ్రీరంగం, ఎరోడ్ నుండి 6 కళాబందాలు, 150 మంది కళాకారులు ఈ రోజు ప్రదర్శనలో పాల్గొన్నట్లు చెప్పారు. ఇందులో 10 నుండి 30 సంవత్సరాల మధ్య వమస్సు గల విద్యార్థులు, ఉపాధ్యాములు, ఇంజినీర్లు, డాక్టర్లు, లాయర్లు ఉన్నట్లు తెలిపారు. టీటీడీ అధికారులు చక్కటి బస, భోజన ఏర్పాట్లు చేశారని, ప్రతి కళా బందం వద్దకు వచ్చి కళాకారుల వస్త్రాధారణ, నత్యం, అభినయంను పరిశీలించిట్టు వివరించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజగోపాల్, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు పాల్గొన్నారు.

పేట్రేగిపోతున్న 'అధికార' ఆగడాలు

పేదలపైకి 'జేసిబీ'లు..!

- ఈదులగుంటలో ఉద్రిక్తత
- పట్టించుకోని రెవెన్యూ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి/తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొందరు అధికారపార్టీ నేతల ఆగడాలు అంతకంతకూ పేట్రేగిపోతున్నాయి..అధికారం అండగా ఎంతకైనా తెగించేస్తున్నారు..కడకు ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను సైతం కూల్చేందుకు వెనకాడటం లేదు..ఈ క్రమంలోనే అధికారపార్టీకి చెందిన ఓ నేత మంగళవారం ఈదులగుంట, అప్పలాయగుంట ప్రాంతంలో నివసిస్తున్న పేదల ఇళ్లను మందీమార్బలంతో వచ్చి ఖాళీ చేయించే ప్రయత్నం చేశాడు. దీంతో స్థానికులు తిరగబడటంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి పోతే...శ్రీకాళహస్తి పట్టణానికి కూతవేటు దూరంలో ఈదులగుంట, అప్పలాయగుంట ప్రాంతాలు ఉన్నాయి. గతంలో ఈ రెండు ప్రాంతాలు చెరువు, వరవ కాలువలు, కాలువ పోరంబోకు భూములతో కూడుకుని ఉండేవి. అయితే కాలక్రమేణా చెరువులు ఆక్రమణ గురికావడం, అక్కడ పెద్దలు, పేదలు స్థిర నివాసాలు ఏర్పరుచుకోవడంతో కాలనీలుగా మారిపోయాయి. సుమారుగా 30 ఏళ్లుగా ఇక్కడ నివాసాలు ఏర్పరుచుకుంటుండంతో చెరువులు, కాలువలన్న బేధం లేకుండా కనుమరుగైన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే ఈదులగుంట(తొట్టంబేడు మండల రెవెన్యూ), అప్పలాయగుంట(శ్రీకాళహస్తి రెవెన్యూ) పరిధిలో సుమారు 250 మంది పేదలు గత 30 యేళ్లుగా స్థిర నివాసాలు ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్నారు. వీరికి ప్రభుత్వము అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించింది. రేషన్, ఆధార్ కార్డులతో పాటు, కరెంట్ సర్వీసులు అందజేసింది. అయితే అప్పలాయగుంట ప్రాంతంలో తమ భూమి ఉందని చెప్పుకుంటున్న అధికారపార్టీకి చెందిన ఓ వ్యక్తి అక్కడ నుంచి పేదలను ఖాళీ చేయించాలని ఎన్నాళ్లగానో ప్రయత్నిస్తున్నాడు. ఆయనకు అధికారపార్టీతో పాటు రెవెన్యూ అండగా ఉందని సమాచారం. ఈ నేపథ్యంలోనే పలు దఫాలుగా అక్కడున్న పేదలను నయానో భయానే బెదిరించే ప్రయత్నం చేసినా బెడిసి కొడుతోంది. దీంతో మంగళవారం సుమారు 50 మంది అనుచరులతోటి రెండు జేసీబీలు తీసుకొచ్చి ఆ ప్రాంతంలో చదును చేసే ప్రయత్నం చేశాడు. దీంతో స్థానికులు తిరగబడి జేసీబీలను అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టూటౌన్ పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితులను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు కనీసం కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. పైగా సదరు వ్యక్తికి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

- **పేదలకు హక్కు కల్పించాలి: సీపీఎం**

ఈదులగుంట, అప్పలాయగుంట ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్న పేదలకు ప్రభుత్వం సర్వ హక్కులు కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈదులగుంట వివాదం నేపథ్యంలో మంగళవారం సాయంత్రం సంఘటనా స్థలానికి సీపీఎం నాయకులు వెళ్లారు. అక్కడ పేదలను పరామర్శించి మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏదేని భూమిలో 12 ఏళ్ల పాటు పేదలు స్థిర నివాసాలు ఏర్పరుచుకుంటే వారికి అన్ని హక్కులు కల్పించాలని సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యుడు అంగేరి పుల్లయ్య అన్నారు. అలా కాకుండా పేదలను ఖాళీ చేయించే ప్రయత్నం చేయడం చట్ట విరుద్ధమన్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పేదలకు అన్ని హక్కులూ కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులతో పాటు జనసేన నాయకులు కొట్టే సాయి, మహేష్ కూడా పేదలకు అండగా నిలబడ్డారు. సీపీఎం నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలతో మాట్లాడుతున్న అంగేరి పుల్లయ్య

జగన్‌ది అసమర్ధ పాలన

మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి

వైసిపి నుంచి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: సీఎం జగన్‌ది అసమర్ధపాలన అని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తుకూరు, రాజుపల్లి పంచాయితీలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ సమస్యలపై ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే అధికార పార్టీ నేతలు వక్ర భాషతో దూషిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ఆధారాలు లేని అవినీతి కేసులను చంద్రబాబుపై మోపి అన్యాయంగా జైలులో పెట్టారని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని కాంక్షించారు. తాము అధికారంలోకి వస్తే చేపట్టబోయె అభివృద్ధి కార్యక్రమాలకు హామీ ఇచ్చారు. వేధించాలనే ఉద్దేశ్యంతో శిలాఫలకం ధ్వంసం చేశారని అన్యాయంగా 5మంది టిడిపి నాయకులను పోలీసులు స్టేషనుకు తీసుకెళ్లడాన్ని ఆయన ఖండించారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

నెర్నిపల్లికి చెందిన వైసిపి నేతలు మంగళవారం మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌కుమార్, చలపతి, భానుప్రతాప్‌రెడ్డి, మణి తదితరులు పాల్గొన్నారు.

త్వరగా పనులు పూర్తి చేయండి


సచివాలయాన్ని పనులను పరిశీలిస్తున్న జెడ్పి సిఇవో

జెడ్పిసిఇవో ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: అసంపూర్తి ప్రభుత్వ భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని జెడ్పిసిఇవో ప్రభాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని వేల్కూరు, పెద్దకాల్వలో నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ సెంటర్ భవనాలను ఆయన తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న భవనాలను పూర్తి చేసి త్వరతన అందు బాటులోకి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, పెద్దకాల్వ సర్పంచ్ ఏకాంబరం, అధికారులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలోని ఎర్రాతివారిపల్లిలో నూతనంగా నిర్మించిన 50 పడకల సిహెచ్‌సిని బుధవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నారు. మంత్రి పర్యటన ఏర్పాట్లను మంగళవారం జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు.

పార్టీ గెలుపుకు గృహసారధులే కీలకం

-డిప్యూటి సిఎం కుమార్తె కృపాలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న కృపాలక్ష్మి

ప్రజాశక్తి-కార్వేటినగరం: పార్టీ గెలుపుకు గృహ సారధులే పట్టుకొమ్మలు అని డిప్యూటి సిఎం నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండలంలో కన్వీనర్లు, గృహసారధులు, పార్టీ శ్రేణు లతో ఎంపిపి లతబాలాజి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కృపాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మ్యాని ఫెస్టోలోని హామీల్లో 99శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అనుసరిం చాల్సిన విధానాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్ధేశం చేశారు. జిడి నెల్లూరులో ఎన్నడూ లేని అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శేఖర్ రాజు, ధనంజయ వర్మ, కార్తీక్, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలో మంగళవారం వైసిపి కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి అధ్యక్షతన పార్టీ శ్రేణలతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. మరోసారి సీఎం వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. పలువురు బాధితులకు సీఎం సహాయ నిధి రూ.27లక్షల చెక్కును అందజేశారు. నాయకులు గుణశేఖర్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కుప్పం: మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడివో ఖాదర్‌బాషా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 10గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. అన్ని శాఖ అధికారులు శాఖా పరమైన అజెండాలతో విధిగా హాజరుకావాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు తప్పక పాల్గొనాలని సూచించారు.

సదుం ఆర్‌ఐగా ఫణికుమార్

ప్రజాశక్తి-సోమల: సదుం మండలం ఆర్ఐగా ఫణికుమార్ నియమితులైయ్యారు. మంగళవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఆయన చౌడేపల్లిలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసి పదోన్నతి పొంది సదుంకి బదిలీ అయ్యారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న ఎంపిడివో

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఎంపిడివో కార్యాలయంలో పనిచేస్తూ మృతి చెందిన డేటా ఎంట్రి ఆపరేటర్ యుగంధర్ కుటుంబానికి ఎంపిడివో కార్యాలయ సిబ్బంది మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని తూగుండ్రం పంచాయతీ కండ్రిగ దళితవాడకు చెందిన యుగంధర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. ఎంపిడివో కార్యాలయం సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ కార్యర్శులు రూ.1.40 లక్షలను సేకరించారు. మంగళవారం ఎంపిడివో శ్రీదేవి చేతుల మీదుగా యుగంధర్ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు.

రామకుప్పం: మండలంలోని బగళనత్తం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త రామకృష్ణారెడ్డి తండ్రి చిన్న వెంకటరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు నివాళులు అర్పించిన మండల టిడిపి నేతలు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నాయకులు మునస్వామి, ఆనందరెడ్డి, నరసింహులు, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

టిడిపి నేతకు పరామర్శ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: వేలూరులోని ఓ ఆసుపత్రిలో టిడిపి మాజీ ఎంపిటిసి సంపత్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఆయనను మంగళవారం టిడిపి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్ పరామర్శించారు. త్వరగా కోల్కొని క్రియాశీలకంగా పార్టీ వ్యవహారాలను చూసుకోవాలన్నారు. ఆయనతో పాటు వెంకటేష్‌యాదవ్ ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షిత ప్రసవం

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలోని చెరుకువారిపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మహిళ సుఖఃప్రసవం అయినట్లు డాక్టర్ గిరీషరెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో తొలి సారి నార్మల్ డెలివరీ చేసినట్లు సిబ్బంది తెలిపారు. మండలంలోని గొల్లపల్లికి చెందిన మహిళ మంగళవారం పురిటినొప్పులతో ఆసుపత్రికి రాగా వైద్య సేవలు అందించామన్నారు. ప్రస్తుతం తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వెల్లడించారు.

ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలి

ఎంఆర్‌పిఎస్

సంఘీభావ యాత్ర చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-చౌడేపల్లి: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట బద్ధత కల్పించాల్సిందేనని ఎంఆర్‌పిఎస్ పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి నరసింహులు డిమాండ్ చేశారు. వర్గీకరణకు కోసం మందకృష్ణ మాదిగ అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా చేపట్టిన పాదయాత్ర పుంగనూరు నుంచి మంగళవారం చౌడేపల్లికి చేరింది. నరసింహులు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 29 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు హరిబాబు, గోవిందు, మురళి, నాగభూషణం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు ఇవ్వాలి

పిఆర్‌టియు

ప్రజాశక్తి - బాలాయపల్లి : ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని పిఆర్‌టియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వేేరం బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. ఉపాధ్యాయుల జీతాలపై పిఆర్‌టియు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించాలన్నారు. 2023 లో డీఎస్సీ లో ఎంపికైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. సరెండర్ లీవులు, మెడికల్ రీయింబర్స్ మెంట్, ఏపీజీఎల్ఐ, పుఎఫ్ లోనులు కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఖాతాల్లోనే జమ చేయాలన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

అందరినీ ఆరోగ్యంగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఆయుష్మాన్ కార్డులను అందజేస్తున్న ఎంపిపి

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఎంపిపి లతబాలాజి అన్నారు. మంగళవారం మండలంలోని కెఎం పురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య శిబిరాన్ని పరిశీలించారు. సర్పంచ్‌లు సరళ, శీలారాణి, ఎంపిటిసి విమల తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 362మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ప్రజలకు ఎంపిపి ఆయుష్మాన్ భవ కార్డులను అందజేశారు.

యాదమరి: మండంలోని కొటాల గ్రామంలో సర్పంచ్ నందిని ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌వో లక్ష్మీనారాయణ, వైద్యులు సురేంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: గ్రామీణ ప్రజలందరీ ఆరోగ్య క్షేమం కోసమే ప్రభుత్వ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఇంచార్జి తహశీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని మొగిలివారిపల్లి సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాసులు, వల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లి గ్రామంలో సర్పంచ్ రాజప్ప ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. 206మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు విజయ్ చంద్ర, మిథున్ హరీష్, భాస్కర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సోమల: సదుం మండలంలోని నడిగడ్డ పంచాయితీలోని రెడ్డివారిపల్లిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 12మందికి వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద కంటి అద్దాలను అందజేశారు. అదేవిధంగా సోమల మండలం తమ్మినాయునిపల్లిలో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రామాన్ని నిర్వహించారు.

పెద్దపంజాణి: మండలంలోని అమ్మరాజుపల్లిలో సర్పంచ్ స్వర్ణలత ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి రెడ్డెప్ప, జెడ్పిటిసి సుష్మాకీర్తి తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం: మండలంలోని మొరాసపల్లిలో అధికారులు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పలువురు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపారు.

రామకుప్పం: మండలంలోని గోరిమాకుల పల్లి, చిన్న బల్దర్ గ్రామాలల్లో మంగళవారం అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వాణిఅశోక్‌రెడ్డి, ఎంపీడీవో శివశంకర్, వైద్యాధికారి లోకేష్, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక అలంకరణలో బోయకొండ గంగమ్మ

ప్రజాశక్తి-కార్వేటినగరం: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బంగారమ్మ ఆలయంలో విశేష పూజలు జరిగాయి. అమ్మవారికి వేదపండితులు అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఉభయదారులు విజయలక్ష్మి, దయానందం కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అదేవిధంగా స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా పూజలు చేశారు.

బంగారుపాళ్యం: స్థానిక రాజావీధిలోని ముత్యాలమ్మకు మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాధాలను అందజేశారు.

చౌడేపల్లి: బోయకొండ గంగమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి విశేష పూజలు చేశారు. మహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటి భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చంద్రబాబుకు అండగా నిలుద్దాం

టిడిపి నేత కన్నన్

బెంగళూరులో కార్మికులను అభ్యర్థిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-కుప్పం: అక్రమ అరెస్టులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ సిఎం చంద్రబాబుకు అండగా నిలుద్దామని టిడిపి విస్తరణ కమిటి సభ్యులు, పురపాలక సంఘం కోర్ కమిటి సభ్యులు కన్నన్ పిలుపునిచ్చారు. మంగళవారం బెంగళూరులోని హెచ్ఎఎల్ మార్కెట్‌లో ఆయన పలువురు వలస కార్మికులను కలిశామన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల చంద్రబాబు అభివృద్ధి చేశారని, ప్రస్తుతం ఉపాధి అవకాశాలు లేక పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సి దుస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గద్దెదింపి చంద్రబాబును గెలిపించుకుంటామన్నారు.

రామకుప్పం: టిడిపి అధినేత చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని స్థానిక సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆ పార్టీ నేతలు పూజలు నిర్వహించారు. నాయకులు మునస్వామి, మునిరత్నం, ఆనందరెడ్డి, సీతాపతి, చలపతి, చిన్నకష్ణ, రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం: విసి

భవననిర్మాణ పనులు పరిశీలిస్తున్న శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి డి భారతి

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో సాగుతోందని విసి ఆచార్య డి. భారతి అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో పరిపాలన భవనానికి ఆనుకొని పొడిగింపు నూతన భవన నిర్మాణ పనులను వర్సిటీ ఉపకులపతి ఆచార్య డి. భారతి మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా వర్సిటీ రాష్ట్రంలోని అన్ని వర్సిటీలతో పోలిస్తే అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా తరగతులను నిర్వహించడం, పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను వెంటనే వెల్లడిస్తున్నామన్నారు. బోధన, పరిశోధనా రంగాల్లో కూడా వివిధ విదేశీ విశ్వవిద్యాలయాలతోనూ, పరిశ్రమలతోనూ, సంస్థలతోనూ సహకార అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోవడంలో వర్సిటీ అధ్యాపకుల బృందం కృషి ఎనలేనిదన్నారు. పరిపాలన భవనానికి అనుబంధంగా ఉన్న నూతన భవనంలో అంతర్జాతీయ విద్యార్థిని సంబంధాల కార్యాలయాన్ని కార్యాలయానికి కేటాయించడం ద్వారా అంతర్జాతీయ సంస్థలతో సహాయ, సహకార, ఒప్పందాల, అవగాహన, ఒడంబడికలను చేసుకోవడానికి సులభతరంగా ఉంటుందన్నారు. మహిళా వర్సిటీలో విద్యార్థినులకు ఉన్నతమైన అవకాశాలను అందించే దిశగా క్యాంపస్ ప్లేస్మెంట్లను ప్రతి విభాగం తరపున ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ నూతన భవనంలో అంతర్జాతీయ సంబంధాలు, పరీక్షల విభాగం, సెంట్రల్ నెట్వర్కింగ్ ఫెసిలిటీ కి కేటాయించబడి మూడు ఫ్లోర్లలో పరిపాలన కొనసాగుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని అంతర్జాతీయ విద్యార్థిని సంబంధాల డీన్ ఆచార్య విజయలక్ష్మి, అధ్యాపకుల సంఘం కార్యదర్శి ఆచార్య త్రిపుర సుందరి, ఉమా మహేశ్వరి దేవి, నీలిమ, శ్రీరజిని, పద్మజ పాల్గొన్నారు.

వెంకటగిరిలో ఇన్వెస్ట్ ఇండియా టీం ప్రతినిధి విస్తృత పర్యటన



ప్రజాశక్తి-వెంకటగిరి: ఒన్ ఇండియా ఒన్ ప్రోడక్ట్ (ఓడీఓపీ) అవార్డు 2023 ప్రతిష్టాత్మకంగా జరిగే పోటీలో వెంకటగిరి చేనేత ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వ సహాయంతో జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి తోడ్పడుతుందని అందుకే నేడు పరిశీలిస్తున్నామని ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి బృందం ప్రతినిధి జగీష్ తివారి మిశ్రా తెలిపారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వెంకటగిరి చేనేత వస్త్రాలు పోటీపడుతున్న నేపథ్యంలో వెంకటగిరిలో ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధితో కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, అధికారులు విస్తృతంగా పర్యటించి వెంకటగిరి చేనేతపై నేత నుండి విక్రయం, చరిత్ర, సంస్కృతి వంటివి నేతన్నలతో , నిష్ణాతులతో మమేకమై స్వయంగా పరిశీలించారు. ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని 751 జిల్లాల నుంచి 1,102 రకాల స్థానిక ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రతిబింబించే హస్తకళా ఉత్పత్తుల తరపున ఆయా జిల్లాల, రాష్ట్రాల అధికారుల నుంచి అందిన ప్రతిపాదనల మేరకు నేడు తిరుపతి జిల్లాకు చెందిన వెంకటగిరి చేనేత వస్త్ర నైపుణ్య ఉత్పాదనలు పరిశీలించామని, కేంద్రానికి నివేదిక అందించానున్నామని వివరించారు. ప్రతి విషయంలో అడుగు అడుగునా అభిమానించిన నేతన్నలకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన వెంకటగిరి చేనేత వస్త్రాల నైపుణ్యానికి ఓడీఓపీ 2023 అవార్డు లభించి సంబంధిత మార్కెటింగ్ మరింతగా విస్తరించడమే కాక జిల్లా ప్రతిష్ఠ కూడా మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కమిటీ ప్రతినిధికి స్వాగతం పలికారు. అనంతరం వెంకటగిరిలో బంగారు పేటలో నేతన్న నాగరాజు నూలు వడికే ఆశును చూపిస్తూ ఆశు ప్రక్రియ అనంతరం గంజికి పంపే విధానం వివరించారు. నేతన్న కూనా మల్లికార్జున పట్టు , కాటన్ వంటివి వస్త్రాలు దోనికి చుట్టే విధానం వివరించారు. టాటా ట్రస్ట్ అంతరాన్ అందిస్తున్న సహకారం , నేతన్నలను వారి వృత్తిలో నైపుణ్యత కల్పించడం,మగ్గం పై నేత నేయడం, వస్త్రం పై దేవుళ్ళ బొమ్మల అల్లకం వంటివి ఉచిత శిక్షణ ఇస్తున్న వంటివి వివరించారు. స్థానిక నేతన్నలు వృత్తిలో కలిగే సంతోషాన్ని , తమ అనుభవాలను వివరించారు. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ, చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం సహకారం తో కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత వేయి మందికి పైగా శిక్షణ ఇచ్చిన మగ్గాలు, నేసిన రకాల చీరలు, తనకు అందిన అవార్డులు , కేంద్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందించిన ఎలక్ట్రానిక్ నేత మిషన్ (పవర్ లూం కాదు)వంటివి వివరించారు. అలాగే మరో అవార్డు గ్రహీత అయిన జి.రమణయ్య జామ్‌దాని ట్రెడిషన్ రంగంలో చీరలపై నేసిన బొమ్మల వస్త్రాలను , నేసే విధానం, రాజుల కాలంలో వీటి ప్రత్యేకత వివరించారు. రాజ రాజేశ్వరి చేనేత సహకార సంఘం పరిశీలించి సంఘం ద్వారా ముడి సరుకులు ఇవ్వడం, నేతన్నలకు ఉపాధి కల్పించడం, నేసిన వాటికి ప్రముఖ కంపెనీలతో మాట్లాడి మార్కెటింగ్ కల్పించడం వంటివి సంఘం ప్రతినిధి సుమంత్ వివరించారు. అనంతరం ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ కళాశాల పరిశీలించి అక్కడ అందుతున్న శిక్షణ, వుద్యోగ అవకాశాలు ప్రిన్సిపల్ గిరిధర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ పర్యటనలో గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ , జిల్లా చేనేత జౌళి శాఖ ఆర్ డి రాజారావు, ఎ డి పిచ్చేశ్వర రావు, క్లస్టర్ డెవలప్ మెంట్ అధికారులు శ్రీదేవి, మునిసిపల్ కమిషనర్ వెంకటరామయ్య, తహశీల్దార్ పద్మావతి , టాటా ట్రస్ట్ మస్తానయ్య, సురేష్, నేతన్నలు హాజరయ్యారు.

డిప్యూటీ సిఎం వ్యాఖ్యలు సరికాదు: టిడిపి

ప్రజాశక్తి -గూడూరు: చంద్రబాబు నాయు డు సతీమణి నారా భువనేశ్వరి పై రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తిరుపతి పార్లమెంటు టిడిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపి మహిళా విభాగం నాయకులు రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేసిన వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా శ్రావణి రెడ్డి మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైల్లో సరైన వసతులు లేక స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని భువనేశ్వరి దేవి బాధను వ్యక్తం చేయగా నారాయణస్వామి భువనేశ్వరిని కించపరుస్తూ మాట్లాడటం సమంజసం కాదని తెలిపారు.

అమ్మకానికి యూనివర్శిటీ పోస్టులు

తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి ఉమేష్ రావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పరిశోధనా రంగంలో విశేష ప్రావీణ్యం సంపాదించి, తాము తెలుసుకున్న విజ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజేయాలన్న ఆశయ సాధన కోసం విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులుగా పనిచేయాలనుకుంటున్న ఎంతో మంది ఔత్సాహికులకు ఆశాభంగం కలిగేలా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను అమ్మకానికి పెట్టినట్లు అనుమానం కలుగుతోందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.ఉమేష్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో గల అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న దాదాపు మూడు వేల పైచిలుకు సహాయ ఆచార్య, సహ ఆచార్య, ఆచార్యుల నియామకాలను చేపట్టకుండా గత నాలుగు సంవత్సరా లుగా కాలయాపన చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ తేదీలను వాయిదా వేస్తూ ఔత్సాహిక నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిందని మండి పడ్డారు. డిగ్రీ కళాశాల లోని ఒప్పంద లెక్చరర్లను క్రమబద్ధీకరిం చినట్లుగానే, గత కొన్ని సంవత్సరాలుగా యూనివర్శిటీలలో ఒప్పంద ప్రాతిపదికన అధ్యాపకులుగా పనిచేస్తూ, చాలీచాలని జీతాలతో జీవితాలను సాగదీస్తున్న వారిని కూడా క్రమబద్ధీకరించాలని ఉమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా శ్రీకృష్ణ దేవరాయలు వర్ధంతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కాపు సంక్షేమ సేన ఆధ్వర్యం లో పుత్తూరులో మంగళవారం శ్రీకృష్ణ దేవరాయలు 494వ వర్ధంతిని పురస్క రించు కొని రాయలవారి చిత్ర పటం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి జ్యోతి వెలిగించి ఘనం గా నివాళులు అర్పించారు. బలిజ సంఘం నాయకులు, ఏపీ రాష్ట్ర కాపు సంక్షేమ సేన ఆర్గనైజర్ సెక్రెటరీ మాట్లాడుతూ భారతదేశంలో చక్రవర్తులలో ఎనలేని సేవలు చేసిన గొప్ప చరిత్ర కలిగిన నాయకుడు, తిరుమల వేంకటేశ్వర స్వామి కి వైడూర్యాలను కానుకలుగా సమర్పించిన భక్తుడిగా శ్రీకాళహస్తి లోగాలి గోపురాన్ని నిర్మించి, దేశంలో ఎన్నో చెరువులను తవ్వించిన గొప్ప రాజనీతి కలిగిన నాయకుడిగా శ్రీకృష్ణదేవరాయలు కీర్తి ప్రతిష్టలు పొందారన్నారు. ఈ కార్యక్రమాల్లో పుత్తూరు బలిజ సంఘం నాయకులు జి కృష్ణయ్య, టీ కేసవులు, పి రవికుమార్, ఆకుల గోపి, ఏపీ గోవిందస్వామి, ఎ దాము, రాయల్, ఈ మల్లికార్జున, సి గోపి, బాలు రాయల్ ముని కృష్ణయ్య, బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ ప్రకాశం పార్క్ లో మంగళవారం ఆయన విగ్రహానికి జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, వీర మహిళలు ఘన నివాళులు అర్పించారు. తెలుగు ఔన్నత్యాన్ని, సాహిత్యాన్ని బాహ్య ప్రపంచానికి తెలియజేసిన గొప్ప వ్యక్తి శ్రీకృష్ణదేవ రాయలని పసుపులేటి హరిప్రసాద్ కొనియాడారు. రాయలసీమను రతనాలసీమగా చెప్పుకునే విధంగా పాలన చేసిన ఘనత శ్రీకృష్ణదేవరాయలకు దక్కుతుందని, దేశభాషలందు తెలుగు లెస్స అని చాటిన గొప్ప వ్యక్తి అన్నారు. చెరువులు, నీటి కుంటల నిర్మాణాన్ని చేపట్టి రైతు బాంధవుడుగా శ్రీకృష్ణదేవరాయలు నిలిచారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నా రాయల్, ఆనంద్, మనోహర్, ఈశ్వర్ రాయల్, లక్ష్మి, రాజమోహన్, కిరణ్ కుమార్, దిలీప్, కిరణ్ జన సైనికులు పాల్గొన్నారు.

తిరుపతి టౌన్ : రాయలపాలన మళ్లీ రావాలని ఆర్కాట్ కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం తిరుపతిలో తిరుమల బైపాస్ రోడ్డులోని మునిసిపల్ పార్క్ లోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి రాష్ట్ర కాపు నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాపు నాయకులు ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో తిరుమలతో సహా ఎన్నో ఆలయాలను నిర్మించిన ఘనత ఒక్క శ్రీకృష్ణ దేవరాయలకే దక్కిందని, అయన హయాంలో ప్రజలు సుభిక్షంగా ఉండేవారని, రత్నాలను రాసులుగా పోసి రోడ్డుపై అమ్మేవారని, మళ్లీ అలాంటి పాలన రావాలంటే కాపులు ముఖ్యమంత్రి గా రావాలని కోరారు. పొనగంటి భాస్కర్ మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు గొప్ప రాజు అని, అలాంటి రాజు తమ బలిజ కులంలో జన్మించడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు డా.పి.ఎస్. కరుణానిధి, బెల్లంకొండ సురేష్ , గుట్టా నాగరాజారాయల్, ఈశ్వర్, రవిశంకర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్

దుంగలు, కారు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కడప జిల్లా ప్రొద్దుటూరు పరిధిలో ఆరు ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకుని ఎనిమిది మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి టాస్క్ ఫోర్స్ డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు అధ్వర్యంలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన మురళీధర్ రెడ్డి టీమ్ సోమవారం పొద్దుటూరు, ఖాజీపేట సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారని పత్తూరు ఫారెస్ట్ బీటు పరిధిలో పత్తూరు సమాధులు దగ్గర కొంతమంది వ్యక్తులు కారులోకి ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారన్నారు. వారిని చుట్టుముట్టి అక్కడ ఉన్న ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్మగ్లర్లను తమిళనాడు తిరువన్నామలై జిల్లా పోలూరు తాలూకాకు చెందిన శక్తివేల్ చిన్నస్వామి(33), రాజేంద్రన్(28), జమునామత్తూరు తాలూకాలోని భాస్కర్ (22), అజిత్ కుమార్ (25), ప్రవీణ్ కుమార్ (23), వేల్లియన్ (41), ఆనైకట్టు తాలూకా లోని రాజామణి ముత్తు(36), శేఖర్ చిన్నస్వామి (24)లుగా గుర్తించామన్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చామన్నారు. వీరిని రిమాండుకు తరలించామని ఎస్ఐ రఫీ తెలిపారు.

ఆర్‌టిసి బస్సు ఢీ

గుర్తుతెలీని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- చిన్నగొట్టిగల్లు: పీలేరు తిరుపతి జాతీయ రహదారి, భాకరాపేట సమీపం నెమిలిగుండ్లు వద్ద తిరుపతి నుండి మదనపల్లి కి వెళుతున్న మదనపల్లి టు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం రాత్రి రోడ్డును క్రాస్ చేస్తున్న సమయంలో ఓ వృద్ధుడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం సంఘటనపై భాకరాపేట ఇన్‌చార్జి ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు, బ్లూ, తెలుపు రంగు గళ్ల లుంగీ, మాసిన తెలుపు రంగు ఫుల్ షర్టు ధరించి ఉన్నాడు. ఇతని వద్ద మరే ఇతర ఆధారాలు లభించలేదు.

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT JUDGE OF CHITTOOR
I.A.No.41 of 2023
O.S.No.13 of 2019

Between:
Anuganti Anandamma ...Petitioner/Plaintiff
And:
Anuganti Padmamma(died) & 7 others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS NO.5 AND 6

To
R5)Anuganti Kalavathi, Wife of Late Bandi Jeevaratnam Naidu, D/o Late Anuganti Varadaiah Naidu, r/at Bandivallavuru Village, H/o Madavaram Post,Yadamari Mandal, Chittoor District,AP
R5) Anuganti Chamundeswary, Wife of Soppa Ananda Naidu,D/o Late Anugati Varadaiah Naidu, r/at Adapagundlapalle Village,45 Kothapalli Post,Irala Mandal,Chittoor District, AP

Madams, Whereas the above petitioner filed the above I.A.No.41 of 2023 to appoint an Advocate Commission to record the evidence of PW1. The above said interlocutory application stands posted to **14-11-2023** for your notice and appearance before the said court, please be present at above **10-30 A.M** on the said date either in person or through an advocate,failing which the matter will be decided in your absence.
Hearing Date :14-11-2023.

Sd/-G.VASANTHA KUMAR
Advocate,Chittoor,Cell;94408 42465